క్లుప్తంగా

నేడు పెనుగొండలో గడపగడపకు మన ప్రభుత్వం

పెనుగొండ: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం సోమవారం పెనుగొండలో నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాప రెడ్డి(బాబి)తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటలకు చిన్నం వారి పాలెంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యుత్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


విద్యుత్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

నరసాపురం: నరసాపురం డివిజన్ విద్యుత్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా సీహెచ్ వెంకటరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండీ అబ్దుల్‌మోబిన్, కార్యదర్శిగా సీహెచ్ ఫణిరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.రాంబాబు, ట్రెజరర్‌గా కార్తీక రెడ్డి ఎన్నికయ్యారు. సంఘ నూతన కమిటీ ఎన్నిక సమావేశంలో ఈపీడీపీఎల్ జనరల్ సెక్రటరీ తురగా రామకృష్ణ, భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీఆర్ అహ్మద్‌ఖాన్, మూర్తిరాజు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి


గంటి కమలమ్మ

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన గంటి కమలమ్మ (104) శతాధిక వృద్ధురాలు వయోభారంతో ఆదివారం మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, 4 మనుమలు, 4 మనుమరాళ్లు, ముని మనుమలు, ముని మనుమరాళ్లు, మునిముని మనుమరాళ్లు 10 మంది ఉన్నారు. కమలమ్మ 15/02/1919లో జన్మించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ముసలమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన


యలమంచిలిలో ముసలమ్మ ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

యలమంచిలి: యలమంచిలి గ్రామదేవత శ్రీ పుంతల ముసలమ్మ ఆలయం వద్ద ఆదివారం రాత్రి మాంసాహారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. సంక్రాంతి పండుగ రోజున జాతర నిర్వహించారు. అప్పటి నుంచి ఐదు రోజులు తీర్థం జరిగింది. జాతర సందర్భంగా ఆదివారం సుమారు 5 వేల మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు కొడవటి శ్రీరామకృష్ణ, చివటపు నాగేశ్వరరావు, కాసా సత్య, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, కొడవటి ఫణి, కొడవటి సత్యనారాయణ, అధికారి చంటి దేవి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బేతనీ సండే స్కూల్ కార్యవర్గం ఎన్నిక


బేతనీ సండే స్కూల్ కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: బేతని లూథరన్ చర్చి సండే స్కూల్ కొత్త కార్యవర్గాన్ని చర్చి పెద్దలు నియమించారు. సండే స్కూల్ సూపరింటెండెంట్‌గా బి.శ్యామల లాజరస్‌ను ఎన్నుకున్నారు. సండే స్కూల్ టీచర్స్‌గా పి.రవికుమారి, పి.శ్వేత, టి.వజ్రమ్మలను ఆదివారం బేతనీ చర్చి వద్ద సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టా దేవరాజ్, గంటా సుందర్‌కుమార్, పి.సుదర్శన్ కుమార్, బి.సునీల్, కె.చోటా ప్రకాష్, పి.రతన్, పి.డి విల్సన్, డి.వర్గీస్ డేనియల్, పి.జె. కెనడీ పాల్గొన్నారు.

ధర్మభిక్షం సేవలు ఎనలేనివి

సాక్షి, భీమవరం: మాజీ పార్లమెంట్ సభ్యుడు, అఖిల భారత గీత, పనివాళ్ల సంఘం మాజీ అధ్యక్షుడు బొమ్మగాని ధర్మ భిక్షం శతజయంతి ఉత్సవాలు భీమవరంలో నిర్వహించారు. జిల్లా గీత పనివారి సంఘ కన్వీనర్ కడలి మృత్యుంజయుడు మాట్లాడుతూ ధర్మభిక్షం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నీ కాల్మొక్త బాంచన్ దొర అనే నానుడి కి వ్యతిరేకంగా పోరాడారన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చెల్లబోయిన రంగారావు, కిలారి మల్లేశ్వరరావు, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరిట్ టెస్ట్ అభినందనీయం


ప్రశ్నాపత్రాలు విడుదల చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్


మెరిట్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థులు

జిల్లా పరిషత్ ఛైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థుల్లో ఆబ్జెక్టివ్ పరీక్ష విధానాన్ని పెంపొందించడానికి, ఇప్పటి వరకూ ముగిసిన పదవ తరగతి సిలబస్‌లో విద్యార్థులు ఎంత పట్టు సాధించారడానికి ఇలాంటి మెరిట్ టెస్ట్‌లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా పరిషత్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాసు అన్నారు. ఆదివారం స్థానిక కేవీఎం చాంబర్స్ జూనియర్ కళాశాల మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని కవురు శ్రీనివాసు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా మార్గంతో పని చేసే ఇలాంటి కళాశాలల్లో తక్కువ ఫీజుతో మెరుగైన విద్యను అందిపుచ్చుకోవచ్చన్నారు. అలాగే పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ ఇచ్చేలా కళాశాల యాజమాన్యంతో మాట్లాడి తగ్గించే ఏర్పాటు చేస్తామన్నారు. కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు మాట్లాడుతూ ఛాంబర్స్ కళాశాల 1974లో ప్రారంభించామన్నారు. వచ్చే సంవత్సరంలో గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కళాశాలలో ఇంటర్ నుంచి పీజీ వరకూ విద్యను కొనసాగించే వెసులుబాటు ఉందని తెలిపారు. పదవతరగతిలో 90శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు పీజులో పూర్తి రాయితీ కల్పిస్తామన్నారు. 85 శాతం మార్కులు సాధించిన వారికి 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తామన్నారు. మెరిట్ టెస్ట్‌లో వివిధ పాఠశాలల నుంచి సుమారు 1630 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కళాశాల సెక్రటరీ కలిదిండి రామరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓల్గా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ అడ్వైజర్ ఏబీఎస్ మూర్తి, ఎన్.సీతారామారావు, ట్రెజరర్ జల్లూరి రామలింగేశ్వరరావు, వినుకొండ రంగారావు, రేపాక ప్రవీణ్‌బాను, మాటూరి నారాయణమూర్తి, అడబాల రమణ పాల్గొన్నారు.

60 మందికి కంటి పరీక్షలు


ఇలపకుర్రులో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

యలమంచిలి: మండంలోని ఇలపకుర్రు గ్రామంలో ఉన్న రామాలయం వద్ద ఆదివారం భీమవరం పట్టణానికి చెందిన రాధాకృష్ణ నేత్రాలయం వైద్యులతోఉచిత నేత్ర వైద్యం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ బి.సురేష్ తలనొప్పి, చత్వరము, మెడ నరాలు లాగుట, కంటి నుంచి నీరు కారుట, దురద, మంట, ఎరుపుబారుట, కళ్లు లాగుట, పార్శ్వపునొప్పి, చూపు మందగించడం వంటి సమస్యలతో బాధ పడుతున్న సుమారు 60 మందికి కంప్యూటర్ ద్వారా ఉచితంగా పరీక్షలు చేశారు. కళ్లజోళ్లు అవసరమైన ఎనిమిది మందికి కళ్ల జోళ్లు ఇచ్చారు. కంటిలో శుక్లాలు ఉన్న మరొక ఎనిమిది మందికి ఆపరేషన్ చేసేందుకుక ఆసుపత్రికి రిఫర్ చేశారు.

ఫిబ్రవరి 5న గాయత్రీ మహాయజ్ఞం


గాయత్రీ మహాయజ్ఞంపై సమావేశంలో పాల్గొన్న సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: ఉల్లంపర్రులో ఫిబ్రవరి 5న గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు సత్య సేవక్ ప్రేమ్ నిరంతర్ గురూజీ (నాన్న) తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎల్‌వీఆర్ కాంప్లెక్స్ యోగా మందిరంలో మహా సంకల్ప విశ్వశాంతి గాయత్రీ మహాయజ్ఞం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ సకారాత్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాతావరణ కాలుష్యాన్ని పోగొట్టి దేశాన్ని సమర్థవంతం, శక్తివంతం, సుసంపన్నం చేసే గొప్ప ఆధ్యాత్మిక ప్రయోగమే ఫిబ్రవరి 5న మాఘ పౌర్ణమి రోజున ఉల్లంపర్రు సూర్య రామచంద్ర రైస్‌మిల్ (ఏఎస్ఆర్)లో గాయత్రి మహాయజ్ఞం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ యజ్ఞంలో 108 అగ్నిహోత్రాలతో 864 మంది దంపతులు 10 వేల మంది భక్తులతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాద్‌కు చెందిన యామ వీరేష్ దంపతులు 108 దక్షిణాకృతి శంఖాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి విశ్వనాథం, అద్దేపల్లి రామారావు, సోమంచి శ్రీనివాసశాస్త్రి, ఈరంకి ప్రసాద్, రేపూరి సూర్యనారాయణ, పెన్మెత్స సాయిరాజు, గాదె వెంకన్న, జక్కంపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానం, 117 జీవోను రద్దు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు

పాలకొల్లు సెంట్రల్: నూతన విద్యా విధానంతో పాటు 117 జీవోను వెంటనే రద్దు చేయాలని యుటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ 47వ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీలు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన తొమ్మిది డీఏలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శులు జయప్రభ, పి.సోమరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకెవి రామభద్రం, పి.సీతారామరాజు, కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత


యోగా ప్రాముఖ్యతను వివరిస్తున్న దాసిరాజు

సాక్షి, భీమవరం: యోగాతో ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ దాసిరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆజాదీకా అమృత్ మహోత్సవ్, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ ధ్యాన్' ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం చినఅమిరం గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్, శ్రీ విజ్ఞానవేదిక సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వశాంతి వృద్ధాశ్రమంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసిరాజు మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి వ్యక్తి ఒత్తిడులకు గురిఅవుతున్నాడని, ఒత్తిడి తొలగి శాంతిమయ ప్రశాంత చిత్తాన్ని యోగా వల్ల పొందుతాడని అన్నారు. యోగా వల్ల ఆరోగ్యవంతమైన శారీరక స్థితి, సుఖ నిద్ర, ఆగ్రహనియంత్రణ లభిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉచిత యోగా శిక్షణ కేంద్రాలు నిర్వహించాలని ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాలు జిల్లా కేంద్రమైన భీమవరం పరిసర గ్రామాల్లో నిర్వహించడానికి ప్రారంభించామన్నారు. యోగా గురువు కలిగొట్ల గోపాలశర్మ, చెరుకువాడ రంగసాయిల పర్యవేక్షణలో ఈ కేంద్రాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నేతృత్వంలో అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఈ ఆరోగ్య ప్రక్రియ నిర్వహిస్తున్నామని, వృద్ధాశ్రమాల్లో ఈ యోగా నిర్వహించడం ద్వారా వారిలో మానసిక స్థితి మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు గొట్టుముక్కల రామరాజు, భూపతిరాజు సత్యనారాయణరాజు, బి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గోవు మూగ రోదన..


మృతి చెందిన ఆవు వద్ద రోదిస్తున్న తల్లి గోవు

కాళ్ల: ఒక గోవు మూగ వేదన అందరినీ కలచి వేస్తోంది. మృతి చెందిన గోవును ఎవరు పట్టించుకోకపోవడంతో అ గోవు వద్ద తల్లి గోవు మూగగా రోదిస్తున్న తీరు అందరి మనసుల్ని కలిచివేస్తోంది. రాష్ట్ర రహదారిని ఆనుకుని సీసలి గ్రామ పరిధిలో ఒక గోవు మృతి చెందింది. అయితే ఆ గోవును తీసుకెళ్లేందుకు యజమాని గానీ, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోలేదు. ఎలా మృతి చెందిందో? తెలియదు గానీ ఎవరు పట్టించుకోకపోవడంతో మృతి చెందిన గోవు వద్ద తల్లి గోవు మగగా రోదిస్తూ రెండు రోజులుగా అక్కడే ఉంది. ఈ సంఘటన చూసిన ప్రయాణికులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత రైతు గానీ, అధికారులు గానీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భక్తులను ఆశీర్వదించిన నాగసాధువు


ఉండిలో శివాలయం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు శేషాద్రి శ్రీనివాస్‌ను దీవిస్తున్న నాగసాధువు

ఉండి: గ్రామంలోని శివభక్తులకు ఆదివారం నాగ సాధువు ఆశీస్సులు దక్కాయి.కాశీ నుంచి ఉండి మీదుగా ద్రాక్షారామం ప్రయాణిస్తున్న నాగసాధువు, మరికొందరు సాధువులు కొందరు భక్తులకు ఆశీస్సులు అందజేశారు. స్థానిక చెన్నమల్లేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు శేషాద్రి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుండాబత్తుల సుబ్బారావు ఇంటికి చేరుకున్న నాగసాధువు ఆయనతో పాటు గ్రామానికి చెందిన పలువురు శివభక్తులకు ఆశీస్సులు అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున సాధువును చూసేందుకు తరలిరావడంతో ఆ ప్రాంతంలో శివనామ స్మరణ మారుమోగింది.

శ్రీ సూర్యనారాయణమూర్తికి విశేష పూజలు


జుత్తిగలో విశేష అలంకరణలో శ్రీ సూర్యనారాయణమూర్తి

పెనుమంట్ర: మాఘమాసం మొదటి ఆదివారం సందర్భంగా పెనుమంట్ర మండలం జుత్తిగలోని శ్రీఉమావాసుకి రవి సోమేశ్వరస్వామివారి ఆలయంలో ఉన్న శ్రీ సూర్యనారాయణమూర్తికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రజిత కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీసోమేశ్వరస్వామివారికి రుద్రాభిషేకాలు జరిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ మెంబర్ ఎన్.మల్లికార్జునయాదవ్, పంచారామ క్షేత్రం సామర్లకోట చాళుక్య కుమార రామ భీమేశ్వరస్వామి దేవస్థానం ఆగమ పండితుడు వి.సోమేశ్వరశర్మ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా సోషల్ ప్రొటెక్షన్ సభ్యుడు ఏవీఆర్ సుబ్రహ్మణ్యం, మానవ హక్కులు సామాజిక న్యాయం జిల్లా హ్యూమన్ వెల్ఫేర్ సెక్రటరీ ఇంద్రయ్య తదితరులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓసాయి ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు విశ్వనాథం సోమిరెడ్డి, రేవతీస్వాతి, సర్పంచ్ తమనంపూడి వీర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం కర్ణభక్త సత్రం కమిటీ అధ్యక్షుడిగా పొన్నా

పాలకొల్లు సెంట్రల్: శ్రీ కర్ణభక్త సమాజ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశైలం సత్రం కమిటీ నూతన అధ్యక్షుడిగా మళ్లీ పొన్నా మల్లికార్జునరావును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక అద్దేపల్లి వారి సత్రంలో శ్రీ కర్ణభక్త సమాజ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశైలం సత్రం కమిటీ మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్షులు మల్లికార్జునరావు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సత్రంలో జరిగిన అన్నదానం గురించి వివరిస్తూ గత సంవత్సరం వివరాలను తెలియజేశారు. వచ్చే మహాశివరాత్రికి శ్రీశైలం వచ్చే భక్తుల కోసం నిర్వహించే అన్నదానం ఏర్పాట్లపై ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే శ్రీశైలం శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి వారిని దర్శించుకోవాలనుకునే కోరిక ఉండి ఆర్థిక ఇబ్బందులతో వెళ్లలేని 55 సంవత్సరాలు దాటిన కర్ణభక్త కుల పెద్దల కొరకు ఏర్పాటు చేసిన కర్ణభక్త శ్రీశైలం యాత్ర పథకాన్ని కోవిడ్ కారణంగా నిలుపుదల చేశామన్నారు. మళ్లీ ఈ పథకాన్ని ఈ సంవత్సరం ఉగాది పండుగ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. సత్రం నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి శాగా రాంబాబు, ట్రెజరర్ అందే ముక్తేశ్వరరావులతో పాటు మరో 20 మంది ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులను ఎంపిక చేశారు.

వైభవంగా మర్లమ్మ జాతర


నందమిల్లిపాడు జాతరలో పాల్గొన్న భక్తులు

ఆకివీడు: మండలంలోని సిద్ధాపురం శివారు నందమిల్లిపాడు గ్రామంలో ఆదివారం మర్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏటా నిర్వహించే జాతర తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారమని గ్రామ పెద్దలు తెలిపారు. మర్లమ్మ అమ్మవారితో పాటు కనకదుర్గమ్మ, పోలేరమ్మ, పోశాలమ్మ, పుంతలో ముసలమ్మ, దేశాలమ్మవారు, పోతురాజు, మండవమ్మ అమ్మవార్లు జాతరలో వస్తుంటారని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలోని వివిధ రహదారుల్లో అమ్మవారి ఊరేగింపు వివిధ శక్తి వేషాలతో కొనసాగింది. అనంతరం భక్తులు అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చినమిల్లి పెంటయ్య, అడ్డాల శ్రీనివాస్, కొండా వెంకన్న, నిమ్మల వెంకటేశ్వరరావు, కొర్ల శివన్నారాయణ, నండూరి శ్రీనివాస్, బోణం వాసు, బలే తాతారావు, పసుపులేటి సూరిబాబు, జానపాముల సత్తికొండ తదితరులు పాల్గొన్నారు.

రంగనాథరాజు దంపతులకు సత్కారం


పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవంలో మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న ప్రముఖులు

ఉండి: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు దంపతులను ఆదివారం క్షత్రీయ ప్రముఖులు, ప్రజలు ఘనంగా సత్కరించారు. కోట్లాది రూపాయల సొంత నిధులతో స్వగ్రామం యండగండిలో రంగనాథరాజు నిర్మించిన పోలేరమ్మ అమ్మవారి వార్షికోత్సవ జాతర కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలేరమ్మ అమ్మవారికి రంగనాథరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రముఖులు, ప్రజలు రంగనాథరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్న సమారాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు, ప్రజల ఆదరాభిమానాలతో ఆలయ నిర్మాణం చేపట్టామరు.ప్ర ఆలయంతో పాటు కల్యాణ మండపం నిర్మించడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.
కల్యాణ మండపం స్థానికులతో పాటు సమీప గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గతంలో కూడా గ్రామంలోని శివాలయాన్ని సొంత నిధులతో నిర్మించే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో పలువురు క్షత్రీయ ప్రముఖులు పాల్గొన్నారు.

24న చిన్నపిల్లల ఉచిత గుండె వైద్య శిబిరం

సాక్షి, భీమవరం: పిల్లల గుండె వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఈనెల 24వ తేదీ మెంటేవారి తోటలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వి. రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ కె.విక్రమ్ అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు . 15 ఏళ్లలోపు వయసు ఉన్న చిన్నారులకు మెడికల్ క్యాంపులో పరీక్షలు, చికిత్స కు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు 62812 25145 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

వేసవి నీటి కష్టాలు రాకుండా ముందస్తు చర్యలు


ఉండిలో వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్

ఉండి: వచ్చే వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కష్టాలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుందని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.ఆదివారం ఉండిలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.32.58 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ఓహెచ్ఎస్ఆర్ (వాటర్‌ట్యాంక్),పైపులైన్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీఎల్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందించడమే లక్ష్యంగా అవసరమైన పనులు చేపట్టామని అన్నారు. నాలుగు మండలాల్లోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించి ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా దానిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధ చేయాలని సూచించినట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో పైపులైన్ పొడిగింపు, కొత్త పైపులైన్ నిర్మాణం, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దానిలో భాగంగానే ఉండిలో వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. దీనివల్ల గ్రామంలో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అలాగే పైపులైన్ విస్తరణ పనులు కూడా చేపడుతున్నామని తెలిపారు. అనంతరం సంత మార్కెట్‌లో చెరువు పూడిక పనులను పీవీఎల్ పరిశీలించారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ, రణస్తుల మహంకాళి, కమతం బెనర్జీ, ఎంపీటీసీ గిరడ రమణ, కరిమెరక చంద్రరావు, యేడిద వెంకటేశ్వరరావు, కరిమెరక శివనాగరాజు, బడుగు బాలాజీ, గాంధీరాజు, గిరడ శ్రీను, బొచ్చా అచ్చారావు, గెద్దా రవి పాల్గొన్నారు.